విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 31 అక్టోబరు 2024 8 పేజీలు

హోంగార్డులకు హెల్మెట్ల పంపిణీ

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 30మంది హోం గార్డ్సులకు ఎస్.బి. హెడ్ కానిస్టేబుల్ మురళి తన సొంత డబ్బుతో హెల్మెట్‌ల అందజేశారు. బుధవారంజిల్లాలో పని చేస్తున్న 30 మంది హోంగార్డ్‌లకు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, చేతుల మీదుగా పోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ నందు హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా 30మంది హోం గార్డ్సులకు తన సొంత డబ్బుతో హెల్మెట్‌ల వితరణ చేసిన ఎస్.బి. హెడ్ కానిస్టేబుల్ మురళిని ఎస్పిప్రత్యేకంగా అభినం దిం చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.అడిషనల్ ఎస్పీ ఆర్.శివనంద కిషోర్, చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్, ఏ.ఆర్. డి.ఎస్పీ మహబూబ్ బాష, పట్టణ ఇన్స్పెక్టర్‌లు,ఆర్.ఐ.లు, ఎస్.ఐ.లు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరికీ...

దీపావళి పండుగ శుభాకాంక్షలు

- జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జెసి

విశాలాంధ్ర - తిరుపతి: ప్రజలందరి జీవితాలలో ఈ దీపావళి పండుగ వెలుగులు నింపాలని, ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను జరుపుకోవాలని గౌ.జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.ఎస్ .వెంకటేశ్వర్, ఎస్.పి ఎల్.సుబ్బరాయుడు, జే.సి. శుభం బన్సల్ తదితరులు బుధవారం ఒక ప్రకటనలో దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి పండుగ చెడుపై మంచి యొక్క విజయానికి ప్రతీతి అని, చీకట్లు పారద్రోలి వెలుగులు నింపే పండుగ అని, ప్రజలందరూ సహృద్భావ వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో వర్ధిల్లేలా, భగవంతుని ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని, వారికి అంతా మంచే జరగాలని ఆకాంక్షిస్తున్నామని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

అన్నపూర్ణమ్మ సేవలు మరువలేము

: సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోదుగుల రమణయ్య సతీమణి మోదుగుల అన్నపూర్ణమ్మ సేవలు మరువలేమని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చెన్నం పెంచలయ్య తెలియజేశారు. బుధవారం పార్టీ కార్యాలయం నందు జరిగిన అన్నపూర్ణమ్మ సంతాప సభలో వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయానికి వచ్చే వారికి ఎల్లవేళలా మంచినీరు మొదలుకొని భోజనం ఏర్పాట్లు చేస్తూ పార్టీకి సేవ చేసిన అన్నపూర్ణమ్మ మరణం తీరని లోటు అని ఆమె సేవలను కొనియాడారు. ఆమె లేకపోయినా రమణయ్య మరియు కుటుంబ సభ్యులు మనో స్థైర్యంతో ముందుకు వెళ్లాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పార్థసారథి జిల్లా సమితి సభ్యులు కే శ్రీనివాసులు ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య నాగేంద్ర బాబులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకు రాలు లక్ష్మి,దొరవారిసత్రం మండల కార్య దర్శి ప్రభుదాస్ తదితరులు పాల్గొని ఆమె సేవలను కొనియాడారు.

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనుకూలం

- నగరి నియోజకవర్గ శాసనసభ్యులుగాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమని నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు.యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని లాస్ వేగాస్ నగరంలో నిర్వహించిన ఐటిసర్వ్ అలయన్స్ సినర్జీ-2024 కాన్ఫరెన్స్ లో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ కలిసి నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువైన 4నెలల్లోనే పెట్టుబడులను ఆకర్షించే విధంగా ఆరు నూతన పాలసీలను రూపొందించడం జరిగిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, మాన్యుఫాక్చురింగ్, ఫార్మా తదితర రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూ లమైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు.అదే విధంగా పెట్టు బడులు పెట్టే వారికి అవసరమైన వసతులు కల్పించడంతో పాటు పాలనా పరమైన అనుమతులు 21రోజుల్లోనే ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ప్రవాసాంధ్రులు సహకరించాలని ఆయన కోరారు.

రేపు ఉచిత గ్యాస్ పథకం ప్రారంభం

- జిల్లా జాయింట్ కలెక్టర్

వార్త 8వ పేజీలో

కొండ తవ్వకాలను నిలిపివేస్తాం

: ఎమ్మెల్యే

వార్త 8వ పేజీలో

105వ ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

జెండాలు ఎగురవేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని కదిలిద్దాం

- కార్మిక వర్గానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణల పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి: మనదేశంలో 1920 అక్టోబర్ 31న మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐట యూసీఆవిర్భవించిందని, స్వాతంత్రంకు పూర్వమే కార్మిక సంఘాల చట్టం, ఫ్యాక్టరీల చట్టం,పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు చట్టం, అనేక హక్కులు కార్మిక సంఘాలు లేని రోజుల్లోనే ఏఐటి యూసి సాధించిందన్నారు. బ్రిటీష్ వలసవాద సామ్రాజ్యవాదుల నుండి ఈదేశ విముక్తికై జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి స్వాతంత్రంసాధనయే ధ్యేయంగా పోరాటాలు చేసిన దేశభక్తి గల కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 105 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియుసి స్వాతంత్ర పోరాటంలోనూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్రం కోసంఅనేక పోరాటాలను నడిపింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరే కంగా కార్మిక వర్గాన్ని కదిలించింది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన. బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న

గంజాయి సీజ్ - ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం మండలం గరివిసిన్నేపల్లి గ్రామంలోని కిరాణా వ్యాపారుస్తుడైన చిన్న తంబి మరియు అతని భార్య వద్ద నుండి ఒక కేజీ 150 గ్రాములు గంజాయి ను సీజ్ చేయడం జరిగిందని అర్బన్ సిఐ జి.టి నాయుడు తెలిపారు. చిన్న తంబి గత ఐదున్నర సంవత్సరములు కాలం నుండి గంజాయిని విక్రయిస్తూ ఉండేవాడు అని విచారణలో తేలిందని ఇతనిపైన కుప్పంలోన, కేజిఎఫ్ పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులు ఉన్నాయి. వారిద్దరిని డిఎస్పి బి.పార్థసారథి ఆదేశాల మేరకు అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది అని అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ జి.టి నాయుడు తెలిపారు.

తుడాలో ఘనంగా ఆయుధపూజ

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థలో బుధవారం సాయంత్రం ఘనం గా జరిగింది. తిరుపతి పట్టణా భివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఎన్. మౌర్య వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపా ధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లా డుతూ ఈ దీపావళి వేళ అందరి కుటుంబాల్లో వెలు గులు నింద లాని, అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆయుధపూజ కార్యక్రమంలో తుడా సెక్రటరీ వెంకట నారా యణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్రయ్య, ఎల్.ఏ.ఓ. సుజన, ఏ.ఏ.ఓ.సుగుణ, పి.ఓ దేవికుమారి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డుమెంబెర్‌గా

వైద్యం శాంతారామ్

విశాలాంధ్ర - కుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ సీనియర్ తెదేపా నేత వసనాడుడు గొల్లపల్లి వైద్యం శాంతారామ్ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్ గా నియమించబడ్డారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, కంచర్ల శ్రీకాంత్ లకు ఉన్నత స్థాయి అవకాశం కల్పిం చారని పార్టీ కి పనిచేసినందుకు నన్ను గుర్తించారని కృతజ్ఞతలు తెలుపుతున్నానని వైద్యం శాం తారామ్ అన్నారు. ఈ సందర్భంగా కుప్పం తెదేపా శ్రేణులు వైద్యం శాంతారామ్ ను ఘనంగా సత్కారించి అభినందనలు తెలిపారు.

105వ ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి) 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని దానికి వ్యతిరేకంగా పల్లె నుండి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున పోరాటాలను సాగిస్తున్నది ఏఐటియుసి అని. అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి ఐక్య పోరాటాలను నడుపు తున్నది ఏఐటియుసి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటీంచాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం తానా తందానా అంటూ తలలు ఊపుతున్నాయని. పార్లమెంటులో చేతులెత్తుతున్నాయని వారు అన్నారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కారు చౌకగా అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. పెద్ద పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు లేక ఉపాధి లేక ప్రైవేట్ ట్రాన్ పోర్ట్ పై ఆధారపడి ఆటోలు టాక్సీలు ప్రైవేట్ ఫైనాన్స్ వద్ద అప్పు తీసుకొని ఈఎమ్ ఐ లు చెల్లించలేక అనేక అష్ట కష్టాలు పడుతున్న కార్మిక వర్గంపై నూతన క్రిమినల్ చట్టాలు పేరుతో. విపరీతమైన పెనాల్టీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం చట్టాలను తీసుకువస్తుంది ఇది చాలదన్నట్టు రాపిడో. ఊబర్..ఓల లాంటి సంస్థలకు విచ్చలి విడిగా అనుమతులు ఇస్తూ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రంగాన్ని నిర్వీర్యం చేస్తుంది. ఏఐటియుసి భారత పార్లమెంటులో ప్రైవేట్ బిల్లు ద్వారా పోరాడి సాధించిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని రాష్ట్రంలో గతంలో తెలుగు దేశ ప్రభుత్వం నిన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయల భవన నిర్మాణ కార్మికుల డబ్బులను ఇతర అవసరాలకు ప్రచార ఆర్భాటాలకు వాడుకోవడం ద్వారా భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైములు వేళలో ఉన్నాయి. బాగున్నావా నిర్మాణ కార్మికులకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా తెలుగు దేశ ప్రభుత్వం కూటమి నాయకులు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి అని వారు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు పంచాయితీ లలో ఇప్పటికే రెండుసార్లు గ్రామ సభలు అయితే ఆ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు స్వచ్ఛభారత్ కార్మికులు జీతాలు నెలలు నెలలుగా పెండింగ్ ఉన్నాయి. స్వచ్ఛభారత్ కార్మికులకు 34 పైగా జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు వాటి పరిష్కా రానికి నోచుకోలేదు. ఇప్ప టికైనా గ్రామపంచాయతీ కార్మికులకు స్వచ్ఛభారత్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని అలాగే యూనిఫామ్ లు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి అని ఏ ఐ టి యు సి పోరాడు తున్నది, రాష్ట్రంలో కీలక స్థానాలలో ఉన్న విద్యా శాఖ మంత్రి లోకేష్ గారు చూస్తున్న విద్యా రంగం లో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు ఇస్తున్నది మూడువేల రూపాయలు.వీరికి జీతాలు పెంచరా మెనూ ఛార్జీ కనీసం 20 రూపాయలు లేకపోతే నాణ్యమైన భోజనము వండి పిల్లలకు వడ్డి ంచడం చాలా కష్టం. మరి వారి కష్టాలు పట్టవా. వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి డీఈవో గారి ద్వారా గుర్తింపు కార్డు ఇచ్చి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించి సామాజిక భద్రత అయిన ఈఎస్ఐపిఎస్ సౌకర్యాలు కల్పిస్తూ రాజకీ య వేధింపులు ఆపాలి అని పోరాడుతున్నది. స్కీం లలో పనిచేస్తున్న అంగన్వాడీ ఆశ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదు గత ప్రభుత్వంలో 42 రోజులకు పైగా అంగన్వాడీ కార్మికుల సమ్మె చేస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి జీతాలు పెంచాలి అని సుప్రీంకోర్టు చెప్పిన విధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి.గ్రాట్యూటీ..... చెల్లించాలని అని చాలా హామీలు ఇచ్చింది మరి ఇప్పుడు తెలుగు దేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మరి అంగన్వాడీ సమస్యలు పరిష్కరించరా వారికి ఇచ్చిన హామీలు అమలుపరచాలని ఏ ఐ టి యు సి ప్రశ్నిస్తోంది. ఆశాలను వైద్య ఉద్యోగులుగా గుర్తించాలని వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి అని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని నాణ్యమైన యూనిఫాం లు ఇవ్వాలని డి ఎం హెచ్ ఓ గారి సంతకంతో గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి అని పోరాడుతున్నది. వైద్య రంగంలో పనిచేస్తున్న పారి శుధ్య కార్మికులను సెక్యూరిటీ గార్డ్ లకు కనీస వేతనం అమలు చేయాలని కాంట్రాక్టర్ల వేధింపులు ఆపాలి అని. కార్మికుల సంఖ్యను పెంచి ఈఎస్ఐ పిఎస్ సౌకర్యం కల్పించాలి. కార్మికుల వద్ద నుండి కట్ చేసిన ప్రావిడెంట్ ఫండ్ డబ్బులను వారి అకౌంట్లో జమ చేయాలని పోరాడుతున్నది మన ఏఐటియుసి 2014 వీధి వర్తక వ్యాపార చట్టంను భారత పార్లమెంట్ ఆమోదించిన ఈ రాష్ట్రంలో జిల్లాలు వీధి వర్తక వ్యాపారుల చట్టాన్ని అమలు చేయడంలో చాలా లోపాలు ఉన్నాయి అనేకసార్లు పోరాటాలు సాగించింది. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోతుంది. 100 రూపాయలు 50 రూపాయలు ఉన్నటువంటి పెనాల్టీలను 550 రూపాయలు చేసి కార్మికుల కడుపులు కొడుతున్నారు ఒకవైపు మునిసిపల్. మరోవైపు పోలీసుల కేసులు వేధింపులు ఎక్కువవుతు న్నాయి. కార్మికులకు అండగా ఉంటున్నది ఏఐటీయూసీ మాత్రమే తిరుమల తిరుపతి దేవస్థానంలో ధర్మాన్ని రక్షించండి ఆ ధర్మమే మిమ్మల్ని రక్షిస్తాది అని ప్రచారం చేసే టిటిడి. టీటీడీలో పనిచేస్తున్న 15 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదు సులబ్ లాంటి సంస్థలు వేల మంది పనిచేస్తున్న వారిపై విపరీతమైన వేధింపులు చాలీచాలని జీతాలు చెల్లిస్తున్నారు వీరందరికీ కనీస వేతనం అమలు చేయాలి వేధింపులు ఆపాలి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు- ఉచిత ఇసుకని మద్యం నూతన పాలసీ అని పేర్లు మార్చింది తప్ప పేదల కష్టాలు కార్మికుల కష్టాలు తీరే విధంగా లేవని. పేద ప్రజలకు అందుబాటులోకి ఇసుక తీసుకు రావాలి అని తిరుపతి చాలా పవిత్ర పుణ్యక్షేత్రం ఇక్కడ విచ్చలవిడిగా బ్రాందీ షాపులకు అనుమతులు ఇవ్వడం బ్ ద్వారా లా అండ్ ఆర్డర్ సమస్య. లు మహిళలకు రక్షణ లేని పరిస్థితులు ఏర్పడతాయని బ్రాందీ షాపులను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన క్రిమినల్ చట్టాలను. ట్రాన్స్పోర్ట్ చట్టాలను.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడం కోసం ఏఐటి యుసి నాయకత్వంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు అన్నారు. ఏఐటియుసి కార్మికుల సమస్యలే కాదు రైతాంగ సమస్యలు మహిళల సమస్యలు పేద ప్రజానీకం సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తోందని కార్మిక కశ్యక ఐక్యతకు కట్టుబడి పనిచేస్తుందని. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే వారికి అండగా నిలబడుతుందని ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. అందుకే 105వ ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని వాడవాడలలో జెండాలు ఎగరవేసి సమావేశాలు సభలు జరుపు కొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూజించడం కోసం కార్మిక వర్గాన్ని కదిలించి సమర శంఖం పూరించి ఉద్యమాలకు ఊపిరి పోస్తూ కార్మిక వర్గం సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందని అందుకు ఏఐటీ యూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక వర్గాన్ని కది లించిపోరాటాలకుపదును పెట్టి ఉద్యమాలను ఉదృతం చేస్తామన్నారు.

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో అక్టోబరు 31వ తేదీ దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 7 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, సీకాయ, నామం, కర్పూరం, కిచిలిగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారు చేసిన సుగంధ ద్రవ్యాన్ని గర్భాలయ గోడలకు పూశారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న యర్రావారిపాళ్యం మండల యువత

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: యర్రావారిపాళ్యం మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి బొమ్మలజగదీష్, యర్రావారిపాళ్యం ఎస్ఐ డి వై స్వామి ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా తిరుపతిలో రాహుల్ కన్వర్షన్ హాల్లో జరిగిన రక్తదాన శిబిరంలో యర్రావారిపాళ్యం మండల యువత 35 మంది రక్తదానం చేయడం జరిగింది. దేశంకోసం,రాష్ట్రం లో ప్రజలకోసం ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు. ప్రజలప్రాణాలు కాపాడటం కోసం ఎంతోమంది పోలీసులు ప్రాణాలు పోగొట్టుకున్నారు అలాంటి అమరవీరుల దినోత్సవం రోజు రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని జగదీష్ అన్నారు. యర్రావారిపాళ్యం ఎస్ఐ డి వై స్వామి మాట్లాడుతూ యువత ప్రజాఉపయోగ కార్యక్రమాల్లో ముందు ఉండాలని, పోలీసు అమరవీరుల దినోత్సవం రోజు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పోలీసు ఉన్నత అధికారులు యువతను అభినందించారు

దేశ సమైక్యత కోసం సర్దార్ పటేల్ ఎనలేని కృషి

విశాలాంధ్ర - పాకాల : భారత దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎనలేని కృషి చేశారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మొహిద్దీన్ భాష తెలిపారు. బుధవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మొహిద్దీన్ భాష అధ్యక్షతన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ సంస్థానాల విలీనం ద్వారా దేశం సమైక్యంగా ఉండడానికి పటేల్ ఎంతో కృషి చేశారని తెలిపారు. కళాశాలలో ఐక్యతా దినోత్సవం నిర్వహించి విద్యార్థులు, అధ్యాపకుల చేత ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పట్టణం లో జాతీయ సమైక్యతకు సంబంధించిన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారి డాక్టర్ ఈశ్వర బాబు, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి మాసలామని అధ్యాపకులు మోహన్ బెహరా, వినోద్ ,చంద్రప్రకాష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నవంబరు 4 నుండి 11వ తేదీ వరకు వస్త్రాల ఈ - వేలం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను నవంబరు 4 నుండి 11వ తేదీ వరకు ఈ - వేలం (ఆన్ లైన్ లో) వేయనున్నారు. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు 358 లాట్లు ఉన్నాయి. ఇందులో ఆర్ట్ సిల్క్/ పాలిస్టర్ దోతీలు, ఉత్తరీయాలు, ఆర్ట్ సిల్క్/ పాలిస్టర్ /నైలాన్ /నైలెక్స్ చీరలు, ఆఫ్ చీరలు, క్లాత్ బిట్స్, బ్లౌజ్‌పీస్‌లు, ఉత్తరీయాలు, టర్కీ టవళ్ళు, లుంగీలు, శాలువలు, బెడ్‌షీట్లు,హుండీ గల్లేబులు, దిండుకవర్లు, పంజాబి డ్రెస్ మెటీరియల్స్, జంకాళం కార్పెట్లు, దుప్పట్లు, కర్టన్లు, గర్భగృహ కురాళాలు, బంగారువాకిలి పరదాలు, శ్రీవారి గొడుగులు ఉన్నాయి. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో గానీ, టీటీడీ వెబ్‌సైట్ %www.tirumala.org / www.konugolu.ap.govt.in% సంప్రదించగలరు.

నవోదయలో 9 మరియు 11 వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులకు 9 నవంబర్ 2024 వరకు పొడిగింపు

విశాలాంధ్ర - తిరుపతి: జాతీయ స్థాయిలో జవహర్ నవోదయ విద్యాలయల్లో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి, 11వ తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుకు చివరి గడువు 09 నవంబర్ 2024 వరకు ఉంటుందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ యన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు.9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని,11వ తరగతి కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.పై తరగతులకు దరఖాస్తు చేసుకొనుటకు గాను 2024 - 2025 విద్యా సంవత్సరం నందు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న బాల ,బాలికలు అర్హులని తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2010 మే 1 నుంచి 2012 జులై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2008 జూన్ 1 నుండి 2010 జులై 31 మధ్యన జన్మించిన వారై ఉండాలని,పరీక్షా తేదీ 8 ఫిబ్రవరి 2025న ఉంటుందన్నారు.మరిన్ని వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు ఏర్పాటు

- చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ
- పెద్ద స్థాయిలో ముడుపులు అందాయని ఆరోపణలు
- అధిక రేట్లు అమ్ముతున్న దుకాణదారులు
- పాఠశాల పక్కనే దుకాణాలు అమ్మకం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : రెండ్రోజులు దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు విక్రయించే దుకాణాదారులు నిబంధనలు పాతరేసి ఇష్టారీతిగా విక్రయ కేంద్రాల వద్ద టపాసులు విక్రయిస్తున్న ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకున్నది. ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ ప్రక్కనే టపాసులు అమ్ముతున్న దృశ్యం, చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు,దుకాణదారులు నిబంధన ప్రకారం లైసెన్స్ రుసుము చెల్లించి తాత్కాలిక రేకుల షెడ్డులో టపాసుల అమ్మకాలను జరపాలి. ఒక్కో టపాసుల దుకాణాల వద్ద డ్రమ్ముల్లో 200 లీటర్ల నీరు, పొడి ఇసుక 2 బకెట్లు, ఫైర్ సేఫ్టీ సిలిండర్లు ఉంచాలి. 18 సం. లోపు వాళ్ళను దుకాణంలో పని చేపించడానికి వీలులేదు. ప్రతి షాప్ మధ్య 3 మీటర్ల దూరం ఉండాలి. నివాస స్థలాలకు 50 మీటర్ల దూరంలో ఉండాలి. నిబంధనలు అతిక్రమించి నీళ్లు లేని డ్రమ్ములున్న ఏర్పాటుచేసి కాపాసుల విక్రయిస్తున్నారు.పొడి ఇసుక జాడే లేదు. తడిసిన ఇసుక తోనే వ్యాపారం చేస్తున్నారు, షాపులలో మైనర్లు పనిచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న టపాసుల విక్రయ కేంద్రాలను అధికారులు తనిఖీ చేసిన తూతూ మంత్రంగా అధికారులు చూచుచున్నట్టుగా వెళ్లిపోవడంతో మండల ప్రజలు ప్రతిస్థాయిలో మూడుపులు అన్యాయని విమర్శలు తారాస్థాయిలు చేరాయి. చిన్న లోపం సంభవించిన భారీ నష్టంతో చవిచూడాల్సి ఉంటుంది. పక్కనే పాఠశాల, ముందు భాగంలో అధికారులు పనిచేస్తున్న తెలుగు గంగ భవనం, ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యము జనసంచారం చేసే వీధి. జనసంచారంలో ఏర్పాటు చేసి ప్రజలు భయాందోళన గురవుతున్న పోలీస్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐఖ్యతా దివస్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐఖ్యతా దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం భారత్ దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేషంగా కృషి చేశారన్నారు. అందువల్ల ప్రతీ యేటా అక్టోబర్ 31 వ తేదీని జాతీయ ఐఖ్యతా దినోత్సవంగా.జరుపుకుంటామన్నారు.అలాగే అఖండ భారత దేశాన్ని విచ్చిన్నం.కాకుండాకా పాడార న్నారు.అంతే కాకుండా రాజకీయ ఏకీకరణ చేసిన ఘనత కూడా పటేల్ కే దక్కుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ఐఖ్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, డాక్టర్ కోటేశ్వరయ్య, నాగేశ్వర రావు,డాక్టర్ పి. సుజనా తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- జెసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి నూకతోట రాజేష్, తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దిల గురుమూర్తి వారి ఆదేశాలతో దీపావళి పండుగ పురస్కరించుకుని మండల ప్రజలకు పాత్రికేయులకు సత్యవేడు నియోజకవర్గం జె. సి. ఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ బుధవారం సొంత మండల పాత్రికేయులకు తన వంతు స్వీటు టపాసులు బాక్స్ తో దీపావళి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి ప్రతీ ఏడాది వచ్చే అతి పెద్ద పండుగల్లో ఒకటి. దీన్ని వెలుగుల పండగగా పిలుచుకుంటారు. అత్యంత ముఖ్యమైన హిందూ వేడుకగా ఇది పేరు తెచ్చుకుంది. ఐదు రోజులు పాటు జరిగే దీపావళి... ధన త్రయోదశితో మొదలవుతుంది. ఈ ఐదు రోజుల్లో అతి ముఖ్యమైన వేడుక దీపావళి. లక్ష్మీదేవిని ఆరోజు పూజించి ఇంటికి ఆహ్వానిస్తారు. భక్తులు ఈ పవిత్రమైన రోజున మన ప్రాంతంలో స్థిరపడిన రాజస్థానీయులు,కుదవ, విద్యుత్ సామాగ్రి వ్యాపారస్తులు, పండు గను ఘనంగా నిర్వహించుకుంటారు. పాత్రికేయ మిత్రలకు దీపావళి ప్రకా శం మీ జీవితంలో కొత్త ఆశలు నింపాలని అంతులేని అవకాశాలు ఇవ్వాలని దేవదేవుని కోరుకుంటున్నాను. ఈ సేపాల నుంచి మీ జీవితం ఆరోగ్యం, సంపద, మీరు అనుకున్న పనులు నెరవేరాలని, ఆనందంతో నిండిపోవాలని శ్రీ కాళహస్తి జ్ఞానాంబిక దేవుని కోరుకుంటున్నాను. దీపావళి నాని వెలిగించే దీపాలు లాగే మీ జీవితంలో ప్రేమ నవ్వు వెలిగిపోవాలని కోరుకుంటూ దీపావళి శుభాకాంక్షలు. సుమారు 19 మంది పాత్రికేయులకు స్వీట్స్ టపాకాయలు బాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కంచన పుత్తూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గెడితోట్టి గురవయ్య, పాల్గొన్నారు .

ఎక్సైజ్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

- ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఇన్స్పెక్టర్ కరీమా బేగం

విశాలాంధ్ర - గూడూరు : ఎక్సైజ్ నిబంధనలను అతి క్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఇన్స్పెక్టర్ కరీమా బేగం పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ చిత్తూరు , అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు గూడూరు మున్సిపాలిటీ , చిల్లకూరు మండలం లోని 18 నూతన మద్యం షాపుల నిర్వహణకు సంభందించి లైసెన్స్ దారులతో గూడూరు ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కరిమా బేగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్సైజ్ నిబంధలను అనుసరించి షాపుల సమయ పాలన గురించి ధరల గురించి బెల్ట్ షాపుల గురించి లైసెన్స్ దారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.ఎక్సైజ్ నిబంధలను అతిక్రమించినచో కఠినమైన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

- గూడూరు డిఎస్పీ రమణ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: రక్తదానం చేయడం వల్ల ప్రమాదాల్లో గాయపడిన వారి కీ రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని గూడూరు డిఎస్పి రమణ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసు అమరవీరుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీసులు, యువతీ యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి రమణ కుమార్ రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా గూడూరు డిఎస్పి రమణ కుమార్ మాట్లాడుతూ అనేక రోడ్డు ప్రమాదాలు ప్రసవ సమయంలో రక్తం లేక ఎంతోమంది చనిపోతున్నారు అని రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలపవచ్చని తెలిపారు. విద్యార్థులు వారి కళ్ళ ఎదుట జరుగుతున్న నేరాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐలు కిషోర్ బాబు, శేఖర్ బాబు, శ్రీనివాస్, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించిందని మహిళలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక సేవకోటీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పారని, హామీల్లో భాగంగా దీపావళి కానుకగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత గ్యాస్ పథకాన్ని తీసుకు వచ్చారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ గ్యాస్ ను బుక్ చేసుకోవాలని తెలిపారు. ఉచిత గ్యాస్ పొందటానికి అర్హతలని ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా గ్యాస్ ఇచ్చి ఆడపడుచులను ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఒక్క పథకమే కాకుండా ఆడపడుచులకు పది లక్షల రూపాయల వరకు డ్వాక్రా సంఘాలలో వడ్డీ లేని రుణాన్ని అందించడమే కాకుండా ఇలాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

కొండ తవ్వకాలను నిలిపివేయాలి

విశాలాంధ్ర- ఓజిలి: మండలంలోని ఆర్మీనుపాడు పంచాయతీ పరిధిలో 65 సర్వే నెంబర్ లో కొండ తవ్వకాలు నిలిపివేయాలని బుధవారం ఆర్మీనిపాడు గ్రామస్తులు కొండ దగ్గరికి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కొండను నమ్ముకుని మేము జీవనం సాగిస్తున్నామని వారు తెలియజేశారు. వర్షాకాలంలో కొండమీద పడ్డ నీరు మా చెరువుకు వస్తాయని ఆ నీటితోనే వరి సాగు చేసుకుంటామన్నారు. ఆవులు ,గేదెలు, మేకలు, గొర్రెలు ఈ కొండమీదనే మేతకు తీసుకెళ్తామన్నారు. ఇన్ని రకాలుగా ఉపయోగించుకునే ఈ కొండను త్రవ్వితే ఆత్మహత్య చేసుకుంటామని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి కొండ త్రవ్వకాలను నిలిపివేయాలని వారు కోరుతున్నారు.

రైతుల అభివృద్ధి లక్ష్యం: నెలవలవిజయశ్రీ

విశాలాంధ్ర- పెళ్లకూరు: మండలంలోని పునబాక గ్రామము వద్ద బుధవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ తెలుగు గంగ కాల్వ కాల్వ 7 బ్రాంచ్ కెనాల్ ను ప్రారంభించడం జరిగినది. విజయ్ శ్రీ చేతుల మీదగా గంగమ్మ తల్లికి పూజ చేసి జాకెట్టు చీర గంగమ్మ తల్లికి నెలలో వదిలి రైతులకు అధిక దిగుబడులు ఇచ్చే విధంగా గంగమ్మ తల్లిని కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుచూ ప్రస్తుతం వర్షాలు తక్కువ అవడం వలన మెట్ట చెరువులు నిండక రైతులకు వ్యవసాయ పంటలకు కావలసిన మీరు లేక నిరాశతో ఉన్న రైతులకు ఈ తెలుగు గంగ కాలువ ద్వారా వచ్చే నీటి వలన ఎంతో ఊరటను కలిగించడం జరిగిందన్నారు. ఈ7 బ్రాంచ్ కెనాల్ ద్వారా రోజుకు 200 క్యూసెక్కుల నీళ్లను నెలరోజుల పాటు పారుదల ఉన్నఅన్ని చెరువులకు నీటిని నింపుకోవాల్సిందిగా ఆమె సూచించారు తద్వారా మన ప్రాంతంలో ఒక్క లక్ష 90 ఎకరాల భూమికి నీటి సరఫరా ద్వారా సస్యశ్యామలంగా పంటలు పండించుకొనుటకు ద్రోహం పడుతుందని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంతటి మహోన్నత అవకాశాన్ని కల్పించిన స్వర్గీయ ఎన్టీ రామారావుని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ అవకాశాన్ని అందరు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మురళి కృష్ణారెడ్డి, మాజీ ఆయకట్టు రమేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి నాగేందర్ రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య, హరి నాయుడు ,నరేంద్ర, యుగంధర్ , శ్రీనివాసులు, మస్తాన్ రెడ్డి, మల్లి రెడ్డి, లోకేష్ నాయుడు, కెవి నాయుడు, మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ నాయకుడు రాజారెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దిశా కమిటీ దృష్టికి ఏర్పేడు సమస్యలు

విశాలాంధ్ర -ఏర్పేడు: తిరుపతి కలెక్టర్ ఆఫీసులో బుధవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ)లో దిశ కోఆర్డినేటు జిల్లా కమిటీ మెంబర్ అయిన ఏర్పేడు మండలం చిందేపల్లి సర్పంచ్ చెన్నూరు పెంచలయ్య మండలం లో వెలువత్తుతున్న అనేక రకాల సమస్యల గురించి, ఉపాధి హామీలో జరుగుతున్న పలు రకాల పనులు గురించి చర్చించారు. ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలతో పంట కాలువల పూడిక తీత చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు ఉపయోగపడే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఇతర జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వారు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, తదుపరి కోఆర్డినేటర్ కమిటీ సమావేశంలోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంచలయ్య మాట్లాడుతూ అధికారులు తాము తెలిపిన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ చైర్మన్తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తిగారు,కో చైర్మన్ దగ్గుమల్ల ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటరీ సభ్యులు, ఎమ్మెల్యేలు,ఎంపీపీలు, చైర్ పర్సన్స్, కార్పొరేటర్,కమిటీ కోఆర్డినేటర్స్,నంబర్స్పాల్గొనడం జరిగింది.

కడప గుంట వీఆర్వోగా రవి బాధ్యతలు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: కడప గుంట వీఆర్వోగా రవి బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయనను ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిదంబరం సన్మానించారు తరువాత విఆర్ఓ రవి మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి అన్నారు అదేవిధంగా పంచాయితీ పరిధిలో ఉన్న రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పరిష్కరిస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో గజేంద్ర నాయుడు యోహాన్ ధన మణి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర -ఏర్పేడు : పాపా నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా జరిగింది. ఒక తాటిపై నడిపించి, జాతీయ సమైక్యతకు కృషి చేసిన పటేల్ ను భారతజాతి మరువదని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యాల వెంకట సుబ్బమ్మ కొనియాడారు. మన దేశంలోకి ఎన్నో సంస్థానాలను విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ దని అన్నారు. ఆ జాతి నేత మార్గంలో యువతరం నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జాతీయ సమైక్యతను పాటిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు ఎస్ ఉమా. జలగం రామాంజులు, వెంకట సురేష్, రాఘవరెడ్డి,షమీర్, నారాయణ బాబు, శ్రీమన్నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలందరూ సాంప్రదాయ దుస్తులలో వచ్చి అందరినీ అలరించారు. ఈ సంబరాలలో భాగంగా అందమైన దీపాలతో లక్ష్మీదేవిని పూజించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ దీపావళి అంటే దీపాల వరుస అని, చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా వెలుగులను నింపుతూ దీపాలను వెలిగించి అజ్ఞానాన్ని తరిమివేయాలని తెలిపారు. కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని కోరారు. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు, పిల్లలకు, పాఠశాల సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ సుబ్రమణ్యం, ఇన్ఛార్జులు కల్పన, త్రివేణి, వాసంతి, థామస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త క్రీడాకారుల క్యాంపు

విశాలాంధ్ర- చౌడేపల్లి: ఆటల పోటీలు నిర్వహించడానికి సహకరించిన దాత కేసి నవీన్ బాబు మోనికా బాలికల జట్టును అభినందించారు జాతీయస్థాయికి ఎంపిక కావడం చాలా ఆనందదా యకమని జాతీయస్థాయిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు వీరికి కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్స్ అందజేస్తామని తెలియజేశారు ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి దాతలను అభినందించారు ఈ కార్యక్రమంలో పి ఈ టి రాజేంద్ర మురళి ఈశ్వర్ సుధాకర్ పాల్గొన్నారు.

ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం : స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ విద్యా సంస్థలో ముదస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా డైరెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ముగ జీవులకు, పేదలకు ఎటువంటి ఇభంది కాల్గకుండా పిల్లలందరూ తగుజాగ్రతులతో దీపావళి పండుగ జరుపుకోవాలని తెలిపారు. నరకాసూరుడు వధించిన విధానాన్ని గురించి విద్యార్థుల వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేష్, ధనంజయ రెడ్డి పురుషోత్తం, హెచ్ఎం, జమున, కృష్ణవేణి, కిషోర్, నిర్మల, చందు ప్రియ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిట్స్‌లో దీవాళి ధార కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్స్, మదనపల్లె కళాశాల నందు ఆర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ వారు దీవాలి పండుగ సందర్భంగా దీవాలి ధార కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.

కార్యక్రమంలో విద్యార్థులు దాండియా నృత్యాలను సాంప్రదాయ దుస్తుల్లో ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ మాట్లాడుతూ మన భారతదేశం నృత్యకళలకి పెట్టింది పేరని, వాటిలో ఈ దాండియా నృత్యం కూడా ఒకటని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యార్థికి మానసికంగా మరియు శారీరకంగా తోడ్పడతాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు వారిలోని ప్రతిభను గుర్తించి ఆయా రంగాలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి కమల్ బాషా, స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి రెడ్డి హేమంత, శాయీజ్ అహమ్మద్,నవీన్, ఆర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు బుధవారం పూర్ణాహుతితో ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల, కొలువు నిర్వహించారు. యాగశాల వైదిక కార్యక్రమాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తరువాత యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పవిత్రోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆలయ అర్చకులు, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా జరిగిన ఎస్సీ ఎస్టీ

మానిటరింగ్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర- పీలేరు : కలకడ మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు తహసీల్దార్ ఫణి కుమార్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గత సమావేశంలో లేవనెత్తిన సమస్యలను ఏ మేరకు పరిష్కరించారో తెలియజేయాలంటూ బాస్ నేత పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేయడంతో సమావేశం వాడి వేడిగా జరిగింది. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ నేను కొత్తగా వచ్చాను ఇకనుండి నా దృష్టికి వచ్చే ప్రతి సమస్యకు తన పరిధిలో అయ్యే వాటిని పరిష్కరిస్తానని తెలియజేశారు. అనంతరం ఈ సమావేశంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ మండలానికి 15వ ఆర్థిక సంఘం క్రింద ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి మరియు మండల పరిధిలోని ఏ ,ఏ పంచాయతీకి ఎన్ని నిధులు మంజూరు చేశారు ఎంత ఖర్చు చేశారు వాటి వివరాలు సంబంధిత అధికారులు తెలియజేయాలని కోరారు. మండల కేంద్రంలో వెటర్నరీ హాస్పిటల్ వెళ్ళుదారి కబ్జాగురైందని కావున సర్వే చేసి హాస్పటల్ కు దారి సౌకర్యం కల్పించాలని కోరారు .మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ప్రత్యేకంగా స్మశాన వాటికకు స్థలాలు కేటాయించి రెవెన్యూ రికార్డులో పొందుపరచాలని సంబంధిత అధికారులను కోరారు. కలకడ మండల కేంద్రంలో ఉండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి వచ్చే పేషెంట్లను అవసరం ఉన్నా, లేకున్నా పెద్ద హాస్పటల్ కు రెఫర్ చేయడం చాలా బాధాకర విషయం అని అధికారులు తీరుపై వీరు మండిపడ్డారు. ఎస్సీ ,ఎస్టీ కాలనీలకు హరిజనవాడ, ఎరుకల కాలనీ మరియు తాండాల పేర్లను తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ అధికారులు అవే పేర్లను కొనసాగించడం చాలా బాధాకర విషయమని, ఇకమీదటైనా హరిజన ,గిరిజన కాలనీలు అనే పదాలు వాడకుండా ఎస్సీ ,ఎస్టీ కాలనీ వాసులు కోరుకున్న పేర్లు ఆమోదించి గెజిట్ లో పొందుపరచాలని వీరు అధికారులను కోరారు. మండల పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలని మరియు అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ రహీమ్ ,ఎంఈఓ మునీంద్రనాయక్, ఏపీవో చెన్నకేశవులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఎస్సీ సంఘాల నాయకులు పాలకుంట నరసింహులు, వంగిమల్ల హరినాథ, దామోదర్, జీవి రమణ, పాలకుంట చౌడప్ప, రజిని, ఓబులేసు ,రెడ్డయ్య పాల్గొన్నారు.

తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెసి

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు తాహసిల్దార్ కార్యాలయాన్ని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పీలేరు పట్టణంలో జరుగుతున్న నేషనల్ హైవే పనులు ఎంతవరకు జరుగుతున్నాయి, రికార్డుల పరిశీలన తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు.అదేవిధంగా పీలేరులో ఉన్న గ్యాస్ కార్యాలయాలను కూడా తనిఖీ చేసి దీపం కనెక్షన్ పథకం కింద లబ్ధిదారులకు అందరికీ ప్రభుత్వం ఇచ్చే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందే విధంగా చూడాలని తెలిపారు.

రోడ్డు విస్తరణ కోసం పరిశీలన చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె పట్టణాభివృద్ధి మరియు ట్రాఫిక్ సమస్యను పరిష్కారించేందుకు రోడ్డు విస్తరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాష లు ఓ నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగా సాధ్యాసాధ్యాలను బుధవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పట్టణంలో అధికారులతో కలిసి వివిధ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక సమస్యలు, విస్తరణ నిమిత్తం చేపట్టాల్సిన చర్యలు, వివిధ అంశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిగణలోకి తీసుకోవాల్సిన వివిధ అంశాలు తదితరాలలో అధికారులతో చర్చించారు. సిసి రోడ్ల నాణ్యతలో రాజీ పడరాదు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడరాదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎమ్మెల్యే షాజహాన్ భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మదనపల్లి గ్రామీణ ప్రాంతాలైన వైయస్సార్ కాలనీ, బాబు కాలనీలలో నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను బుధవారం కలెక్టర్, ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణం ఎప్పుడు మొదలుపెట్టారు, ఎప్పటిలోగా పూర్తి చేయాలి, నిధుల కేటాయింపు, పనుల నాణ్యత తదితర అంశాలలో అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. పనులన్నీ వేగవంతంగా నాణ్యతగా పూర్తి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తాసిల్దార్ ఖాజాబీ, ఆర్ అండ్ బి ఈఈ, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో చనిపోయిన ఆవులకు పరిహారం

విశాలాంధ్ర-మదనపల్లె: చౌడేపల్లె మండలం, కొండామర్రిపల్లికి చెందిన ఎస్. హుస్సేన్ భాష నిమ్మనపల్లె మండలం, తవలం అడవికి మేతకు వెళ్ళిన పాడి ఆవును చిరుత పులి నెల క్రితం చంపేసిన సంగతి తెలిసిందే. బాదితులు తవళం బీటు పరిధిలోకి రావడంతో ఎఫ్ ఆర్ఓ వేగుగోపాల్ బాబు, డిఆర్ఓ మదన్ మోహన్, ఎఫ్ బీ ఓ త్యాగరాజు నాయుడు ఎఫ్ బీ ఓ దీప లు కలసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకువచ్చారు. స్పందించి ఎమ్మెల్యే బాధితుడు హుస్సేన్ బాషా కు ప్రభుత్వం తరఫున రూ.60,000 చెక్ ను పరిహారంగా ఇప్పించారు. ఇకమీదట అడవిలోకి అవులు, గొర్రెలు కాని తీసుకెళ్ల వద్దని తెలిపారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా దీపావళి నుండి మూడు ఉచిత సిలిండర్లు పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు గ్యాస్ ను బుక్ చేసుకోవాలని గూడూరు మండల తాసిల్దార్ చంద్రశేఖర్ కోరారు. గూడూరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో చంద్రశేఖర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రభుత్వం మూడు ఉచిత సిలిండర్ల పథకాన్ని ప్రారంభించిందని , గ్యాస్ బుకింగ్ ప్రారంభమైందని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరూ అర్హులని పేర్కొన్నారు. మార్చి 31వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకోవచ్చని అలాగే ముందుగా మీరు నగదు చెల్లించి గ్యాస్ సిలిండర్ తీసుకోవాలని 48 గంటల్లో నగదు తిరిగి వారి అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు.

వరగలి బాలుడి హత్య కేసులో ఇద్దరి అరెస్టు

విశాలాంధ్ర-చిల్లకూరు: వరగలి గ్రామంలో బాలుడు కాతారి లాసిక్ (11) మరణం కేసు వెనుక ఉన్న మిస్టరీ ని డీఎస్పీ వివి రమణకుమార్ బుధవారం చిల్లకూరు పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మృతుడు కాతారి లాసిక్ తల్లి సంధ్య తో ఉన్న అక్రమ సంబంధం కొనసాగింపు మరియు కొంత ఆస్తి వస్తుంది అనే దురాశతో ఈత నేర్పిస్తామని లాసిక్‌ని ఉప్పుటేరులోకి కోట మండలం కొక్కుపాడు గ్రామానికి చెందిన ముద్దాయి కాతారి అనిల్ వరగలి గ్రామానికి చెందిన మరో ముద్దాయి బైనా చరణ్‌తో కలసి ఏటి నీటిలో ముంచి ప్రాణాలు తీసారని తెలిపారు. ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి న్యాయమూర్తి ముందు హాజరు పరుస్తామన్నారు. ఈ సమావేశంలో గూడూరు రూరల్ సిఐ కిషోర్ బాబు, ఎస్ ఐ రమేష్ బాబు , పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నారుమడి రైతులకు అవగాహన సదస్సు:ఏవో

విశాలాంధ్ర- పెళ్లకూరు: మండలంలోని కలవకూరు ,అనక వోలు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుచూ ఒక ఎకరా పొలానికి నారుమడికి 5 సెంట్లు సాగు చేయవలసి వస్తుందని అందుకు రెండున్నర కేజీ నేత్రజని ఒక కేజీ భాస్వరం ఒక కేజీ పొటాష్ దుక్కిలో వేసుకోవాలని సూచించారు, నారును నాటుటకు తీసే ఏడు రోజుల ముందు కార్బొఫ్యూరాన్ గుళికలను వేసుకోవాలని సూచించారు, జింక్ లోపం ఉంటే లీటర్ నీటిలో రెండు గ్రాముల జే ఎన్ ఎస్ ఓ ఫోర్ ద్రవాన్ని పిచికారి చేయాలి. మట్టి నమూనా పరీక్ష, విత్తన శుద్ధి, ఏలిది పైర్లు లో కలుపులు నివారణ,ఎరువుల వాడకంపై పెరుమాలపల్లి పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఠాగూర్ పరిశీలించి పలు సూచనలు సలహాలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, వి ఏ ఏ.రాజేష్, రైతులు పాల్గొనడం జరిగినది.

శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ :పుత్తూరు పట్టణం గోవింద పాలెం లోని శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరుపుకునే రాష్ట్రీయ ఏక్తా దివస్ లేదా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అసాధారణ కృషికి గుర్తుగా అక్టోబర్ 31వ తేదీని దేశమంతా కూడా రాష్ట్రీయ ఏక్తా దివస్ లేదా జాతీయ ఐక్యత దినోత్సవం గా జరుపుకుంటున్నట్లు తెలియజేశారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ మన దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు భద్రతను నిలబెట్టడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషికి గుర్తుగా దేశంలోని అన్ని విద్యాసంస్థలు ఈ రోజున ఉత్సాహంగా జరుపుకుంటాయని, 2019లో ప్రధాన మంత్రి మోదీ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞను దేశ ప్రజలందరిచే చేయించారని తెలియజేస్తూ, విద్యార్థులచే ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం మాణిక్యం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వి. శశి కుమార్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల పెద్ద మనసు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ గొప్ప మనసును చాటుకున్నారు. విజయవాడ వరద బాధితుల కోసం రూ. 12,830 విరాళంగా అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బుధవారం శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డికి అందించారు. ఈ చిన్నారులు, ఉపాధ్యాయులను ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య, చెంచయ్య, భాస్కర్, మునీశ్వర్ రెడ్డి, జయ సింహ, శ్రీకర్, ఢిల్లీ బాబు, మస్తాన్ రావు, రమాదేవి, విద్యార్థులు శేఖర్, ముని నంద కిషోర్, ధనుష్ కుమార్, హరీష్ పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలు చోరీపై ఫిర్యాదు

విశాలాంధ్ర-కోట: మండల పరిధిలోని అల్లంపాడు,సిద్దవరం గ్రామాలలో తరచుగా విద్యుత్ వైర్లు,మోటార్లు,స్టార్టర్లు చోరికి గురవుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు,జిల్లాకోర్ కమిటీ సభ్యులు దువ్వూరు.గిరిధర్ రెడ్డిలు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వారంరోజుల వ్యవధిలో సిద్దవరం గ్రామంలో రెండుసార్లుగా ఐదు స్తంభాలకు సంబంధించిన కరెంటు వైర్లు చోరీకి గురైనావని దీనివలన చిన్న సన్నకారు రైతులతో పాటు రొయ్యలగుంటల రైతులు,గ్రామస్తులు తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై పవన్ కుమార్ కి ఫిర్యాదు చేశారు.దీంతో ఎస్.ఐ స్పందిస్తూ రాత్రిపూట గస్తీ ఏర్పాటు చేసి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

నేషనల్ టెన్నిస్ స్కూల్ గేమ్స్‌కి అర్హత సాధించిన తాటిపర్తి హిమజా రెడ్డి, తన్విశ్రీ

విశాలాంధ్ర-శ్రీ కాళహస్తి : నేషనల్ టెన్నిస్ స్కూల్ గేమ్స్ కి మండలంలోని ఏం పేడు గ్రామానికి చెందిన తాటిపర్తి హిమజా రెడ్డి, తాటిపర్తి తన్వి శ్రీ అర్హత సాధించారు. శ్రీకాళహస్తి మండలం టిడిపి మాజీ ఉపాధ్యక్షులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి మనవరాలు అయిన తాటిపర్తి హిమజా రెడ్డి, తాటిపర్తి తన్వీ శ్రీ నేషనల్ టెన్నిస్ స్కూల్ గేమ్స్ కి అర్హత సాధించారు. కాకినాడలోని బీవీసీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో తాటిపర్తి హిమజా రెడ్ అండర్-19 కేటగిరీ లో బంగారు పతకం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది.తాటిపర్తి తన్వీ శ్రీ అండర్-17 కేటగిరీ కాంస్య పతకం సాధించి జాతీయ టెన్నిస్ స్కూల్ గేమ్స్ కి అర్హత అయింది. డిసెంబర్ 9 న జార?ండ్ రాష్ట్రం జరుగే పోటీలలో గెలుపొందానికి కోచ్ పి.జి.రాజు దగ్గర కోచింగ్ తీసుకుంటున్నారు. వీరిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి దంపతులు అభినందించారు.

పోలేరమ్మ గుడి హుండి లెక్కింపు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ గుడి హుండి లెక్కింపును దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అధికారులు చేపట్టారు. రూ 2,36,745 మొత్తాన్ని గుడి హుండి లెక్కింపులో కనుగొన్నారు.ఈసందర్భంగా పోలేరమ్మ దేవస్థానం కార్యనిర్వాహనాధికారి రవికృష్ణ మాట్లాడుతూ,గత తొమ్మిది సంవత్సరాలగా అమ్మవారి భక్తులు కానుకుల ద్వారా సమర్పించిన బంగారం35 గ్రాముల 9 మిల్లి గ్రాములు,వెండి 350 గ్రాములు లభించినట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాసబాబు,కోట గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వాహనాధికారి శశాంక్,నాయుడుపేట గ్రామపెద్దలు స్థానికులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి తన వంతు కృషి చేస్తాం

: గువ్వల రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-చౌడేపల్లి: రాష్ట్రస్థాయిలో అండర్ 17 ఎస్జీఎఫ్ బాలబాలికల కబడ్డీ పోటీలను రాయచోటిలో నిర్వహించిన విషయం విధితమే ఇందులో చిత్తూరు జిల్లా బాలికల జట్టు విజయం సాధించినది ఈ కార్యక్రమం పురస్కరించుకొని మండల టిడిపి అధ్యక్షులు రమేష్ రెడ్డి క్రీడాకారులందరికీ విందును ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చిన 25వేల రూపాయలతో పాటు తన సొంత నిధులు రూ 10వేలు క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతిగా ప్రధానం చేశారు వీరి విజయానికి ప్రధాన కారణం రమేష్ రెడ్డి సహకారం వల్లనే ఇదంతా సాధ్యమైనదని చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో క్యాంప్ నిర్వహించడానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి కొనియాడారు రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ క్రీడాకారుల క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషదాయకమని క్రీడాకారులను అభినందించారు పిఈటి రాజేంద్ర ప్రశంసించారు ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ అర్జున్ మని సింగ్ ప్రభాకర్ ఉపాధ్యాయులు మురళి ఈశ్వర్ సుధాకర్ పాల్గొన్నారు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో బహిరంగ వేలంకు దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర- పీలేరు : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో రేపు నెలలో జరిగే బహిరంగ వేలంకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పీలేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు మదనపల్లి ఏపీఎస్ బీసీల్ డిపో నందు వున్న ప్రభుత్వ వైన్ షాపులోని మునుపటి 65ఫ్రీజర్లు, బ్యాటరీల తో పాటు 67ఇన్వర్టర్లు,75క్యాష్ చెస్ట్ లు,152క్యాష్ కౌంటింగ్ మిషన్లు, 240స్కానర్లును ఏపీఎస్ బీసీల్ మదనపల్లి డిపో నందు నవంబరు 7వ తేదీన బహిరంగ వేలం వేయబడునని, పాల్గొనదలచిన వారు 5000/-డిపాజిట్ కట్టి వేలంలో పాల్గొనాలని పీలేరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వి.సుబ్బారెడ్డి తెలిపారు.

టీడీపీలో సభ్యత్వంతో కుటుంబానికి భరోసా

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: టీడీపీ సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి భరోసా అని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ , చిల్లకూరు మండలాల టిడిపి నాయకులు బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జ్ తో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పార్టీ సభ్యత్వాలపై సమావేశం నిర్వహించారు .సభ్యత్వాలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టిడిపి పార్టీ సభ్యత్వాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యాయని నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ లు బూత్ కన్వీనర్లు ఎక్కువ సంఖ్యలో పార్టీ సభ్యత్వాలు చేయించాలని సూచించారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మృతి చెందితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని నాయకులందరూ సమిష్టిగా ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాలు చేయించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి,పులిమి శ్రీనివాసులు,వెంకటేశ్వర రెడ్డి,బిల్లు చెంచురామయ్య ,ఇజ్రాయిల్ ,రహీం, సోమిశెట్టి చెంచురామయ్య మట్టం శ్రావణి ,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - చంద్రగిరి: భారత రత్న గ్రహీత సర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని పురస్కరించుకొని సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ ఈ సంవత్సరం జాతీయ అవేర్నెస్ వీక్ 2024 నిర్వహించారు.ఈ వారోత్సవాలలో భాగంగా స్థానిక చంద్రగిరిలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల నందు యూనియన్ బ్యాంక్, చంద్రగిరి ఆధ్వర్యంలో పిల్లలకు అవినీతి నిర్మూలన గురించి అవగాహన కలిగించుటకు కరప్షన్ ఫ్రీ ఇండియాఅనే అంశం పై జాతీయ స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన 10వ తరగతి విద్యార్థులు కె.భవ్య, డి.ఇందు హాసిని, ఏ.పూర్ణ హాసిని, 9వ తరగతి విద్యార్థులు ఎల్. పల్లవిత రెడ్డి, జె.కనిష్క, కె.లాస్య శ్రీ, 8వ తరగతి విద్యార్థులు కె.లోహిత, ఏ.నాదేష్ రెడ్డి, ఎం.రెడ్డి సాత్విక్, ఎస్.శశి కీర్తి తదితర బ్లూమింగ్ బడ్స్ విద్యార్థులకు ,రీజనల్ విజిలెన్స్ సెల్ ఇంచార్జ్ కె.గిరిధర్ చంద్రగిరి యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి.ఎన్.మహేష్ కుమార్, ఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ సురేష్ బాబు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ హితేంద్రనాథ్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టులో స్థానం సంపాదించడం ఆనందదాయకం

: కేసి నవీన్ బాబు

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రముఖ పారిశ్రామికవేత్త క్రీడాకారుల క్యాంపు నిర్వహించడానికి సహకరించిన దాత కేసి నవీన్ బాబు మోనికా బాలికల జట్టును అభినందించారు జాతీయస్థాయికి ఎంపిక కావడం చాలా ఆనందదాయకమని జాతీయస్థాయిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు వీరికి కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్స్ అందజేస్తామని తెలియజేశారు ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి దాతలను అభినందించారు ఈ కార్యక్రమంలో పి ఈ టి రాజేంద్ర మురళి ఈశ్వర్ సుధాకర్ పాల్గొన్నారు.

అందరం కలిసి మండల అభివృద్ధికి పాటుపడదాం

: జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రజా ప్రతినిధులు అధికా రులు కలిసి మండల అభివృద్ధికి పాటుపడ దామని జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి లు అన్నారు బుధవారం స్థానిక పరిపాలన భవనంలో గాజుల రామ్మూర్తి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ప్రభుత్వాలు మారినప్పటికీ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు అభివృద్ధికి తాము అడ్డురామని అందరం కలిసి మండల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదామని వారు అన్నారు. సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు రాకపోవడంతో వారికి మెమోలు ఇస్తామని ఎంపీడీవో లీలా మాధవి అన్నారు అటవీ శాఖ ఆర్టీసీ ఎక్సైజ్ శాఖ అధికారులు రానందున వారికి మెమోలు అందిస్తామని ఆమె అన్నారు. అనంతరం ఆయా శాఖ అధికారులు వారి పనితీరును సభలో వివరించారు ఎంపీడీవో లీలా మాధవి పి ఆర్ ఏ ఈ జగన్మోహన్ సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మండలంలోని అన్ని శాఖల అధికారులు సర్పంచులు ఎంపిటిసి సభ్యులు సచివాలయ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోట మండలానికి 50 మినీగోకులాలు మంజూరు

విశాలాంధ్ర-కోట: మండలానికి 50 మినీ గోకులాలు మంజూరైనాయని పశు వైద్యాధికారి రాజేష్ పేర్కొన్నారు.మండల గూడలి పంచాయతీలో బుధవారం గోకుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంపదను పెంపొందించేందుకు రైతులకు అండగా మినీ గోకులాల నిర్మాణానికి తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. ఆరుపశువులు ఉన్న రైతులకు గోకులాల ఏర్పాటుకు రెండులక్షల ముప్పైవేలు,నాలుగు పశువులకు ఒక లక్ష 85వేలు,రెండు పశువులకు లక్ష 15 వేల రూపాయలు ఉపాధి హామీ నిధులు 90శాతం సబ్సిడీతో అందిస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎన్ ఆర్జీఎస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ చంద్రశేఖర్,టిడిపి నాయకులు పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పాడి ఆవుపై దాడిచేసిన చిరుత

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలో కలకలం రేపుతున్న చిరుత సంచారం. పెద్ద ఉప్పర పల్లి, పొంగుబాల రామయ్య కు చెందిన పాడి ఆవు మేత కోసం వెళ్ళగా ఆవులపల్లి పం, పత్రపల్లి సమీపం లో ముగ్గురాళ్ల వంక దగ్గర ఉన్న వ్యవసాయ భూములలో మూడు సంవత్సరాల ఆవుపై దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో పాడి ఆవు తీవ్రంగా గాయపడింది. దాడి సమయం లో ఆవు గట్టిగా అరవడం తో సమీపం లో వున్నా రైతులు వెళ్లగా చిరుత కనబడడం తో అరవడం చేసారు. అరవడం తో ఆవుని వదిలేసి చిరుత పారిపోవడం జరిగింది. రాత్రి పది గంటల సమయం లో పశు వైద్య సిబ్బంది రామకృష్ణ ఆవుకు ప్రధమ చికిత్స అందించారు. విషయం తెలుసుకొన్న స్థానిక గ్రామాల ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్లకుండా బిక్కు బిక్కు మంటు బతుకుతున్నారు. అటవీశాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి చిరుతను పట్టుకోవాలని చుట్టూ పక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా సమన్వయ అధికారి

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సమన్వయ అధికారిని డాక్టర్ ప్రభావతి బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు అందు బాటులో ఉండి రోగులకు చికిత్స అందించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ల్యాబ్ కూడా పరిశీలిం చారు.ఆమె వెంట డాక్టర్లు ఆనందమూర్తి,డాక్టర్ గోపీనాథ్, శృతిభాగ్యం, డాక్టర్ యాసఫ్, డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివాస్

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం స్థానిక శ్రీ కొల్లా వెంకట్రమానాయుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ నీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి గంగాధర్ నాయుడు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన పురస్కరించుకొని రాష్ట్రీయఏక్తా దివాస్ (రన్ ఫర్ యూనిటీ)నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2015 అక్టోబర్ 31 నుంచి రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారని, యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి గౌతమ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జీవితము మరియు అతని చూపినటువంటి చొరవ భారతదేశాన్ని ఏకతాటిపై తీసుకురావడంలో ఇతని కృషి మరువలేనిదని విద్యార్థిని విద్యార్థు లకు సూచించారు. విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక బృందము కాలేజ్ ఆర్చి దగ్గర నుంచి మార్కెట్ యార్డ్ వరకు రన్ ఫర్ యూనిటీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని



విశాలాంధ్ర - చంద్రగిరి: నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఓ ప్రకటనలో దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ అంటేనే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే సంతోషకరమైన పండుగని పేర్కొన్నారు. ప్రజలు దీపావళి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో బానసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని పండుగను జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ సంతోషకరమైన పండుగ అందరి జీవితాలలో శ్రేయస్సు, సంతోషం మరియు శాంతిని కలిగించాలని దీపావళి వెలుగులు అందరి మార్గాన్ని ప్రకాశవంతం చెసి ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో ఎలాంటి ప్రమాదం జరగకుండా ప్రజలు జాగ్రత్తలు వహించి, పోలీసు వారి మార్గదర్శకాలను పాటించి, సంతోషకరమైన దీపావళి పండుగను నియోజకవర్గ ప్రజలు జరుపుకోవాలని నాని కోరారు. చిన్నారులు తల్లితండ్రుల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలని బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.

కొండ తవ్వకాలను నిలిపివేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -ఓజిలి: కొండ తవ్వకాలను నిలిపివేస్తానని సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయ్ శ్రీ ఆర్మీనిపాడు గ్రామస్తులకు బుధవారం హామీ ఇచ్చారు. ఆర్మీనిపాడు గ్రామ సభలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయ్ శ్రీ దృష్టికి గ్రామస్తులు తీసుకొని పోవడంతో ఆమె స్పందించి వారికి కొండ త్రవ్వకాలను నిలిపివేస్తామని ఆమె హామీ ఇచ్చారు

అమర వీరులకు టాస్క్‌ఫోర్సు నివాళి

విశాలాంధ్ర - తిరుపతి : అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు సిబ్బంది కొవ్వొ త్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారా యుడు ఆదేశాలు మేరకు ర్యాలీని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ ప్రారంభించారు. టాస్క్ ఫోర్సు కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నంది సర్కిల్ మీదుగా వెళ్లి తిరిగి టాస్క్ ఫోర్సు కార్యాలయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పీ.శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అమర వీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొ త్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారు చేసిన త్యాగాల ఫలితంగానే ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని గుర్తు చేశారు. ర్యాలీలో అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో ఏసీఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఎఫ్ఆర్ఓలు, ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఉచిత గ్యాస్ పథకాన్ని గుడిపాలలో ప్రారంభించనున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి

గ్యాస్ సబ్సిడీ నగదు 48 గం.లలో వినియోగదారుని బ్యాంక్ ఖాతాలకు చెల్లింపు : జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం నుండి ప్రారంభించ నుండగా... చిత్తూరు జిల్లా లో జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి జిల్లా స్థాయిలో పంపిణీ కార్యక్రమాన్ని గుడిపాల మండలం లో లాంఛనంగా ప్రారంభించనున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి పేర్కొన్నారు.బుధవారం జిల్లాసచివాలయం లోని జాయిం ట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ నవంబర్ 1నుండి ప్రారంభం కానున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంఅమలు కు సంబంధించి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బి పి ఎల్ తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ అనుసంధానం చేసుకున్న వినియోగదారులకు ప్రతి ఆర్థిక సంవత్సరానికి మూడు ఉచిత ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ ల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 31,2025 వరకు ఒక గ్యాస్ రీ ఫిల్లింగ్ కు అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన చెందనవసరం లేదని, ఖాళీ సిలిండర్ ఉన్నప్పుడు 5 నెలల కాలంలో ఎప్పుడైనా గ్యాస్ సిలిండర్ రీ ఫిల్లింగ్ చేసుకోవచ్చు న్నారు. గ్యాస్ సిలిండర్ డెలివర్ సమయం లో బిల్లులో ఉన్న నగదును చెల్లించి సిలిండర్ పొందాలని, సిలిండర్ పొందిన రెండు దినములలో సబ్సిడీ నగదును వినియోగదారుని బ్యాంక్ ఖాతాకు జమ చేయబడునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఈ కార్య క్రమాన్ని సమర్థవ ంతంగా నిర్వహించేందుకు గ్యాస్ ఏజెన్సీలు పౌరసరఫరాల శాఖతో సమన్వ యంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఎస్ఓ శంకరన్, డిఎం సివిల్ సప్లై బాలకృష్ణ, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చిన వెంకన్న

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాస మంగాపురం పవిత్రోత్సవాలు సందర్భంగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీ ధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ వి. వరలక్ష్మి, టెంపుల్ ఏ ఈ ఓ యమ్ గోపీనాథ్, టెంపుల్ సూ పరింటెండెంట్ వల్లం శెట్టి రమేష్ బాబు, పి. ముని బాలకూ మర్, టెంపుల్ ఇనస్పెక్టర్ శ్రీ కె కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్ అర్చకులు : ఏ వయ్ ఎల్ యన్ శ్రీనివాసాచార్యులు స్వామీ, గోపాల్ భట్టాచార్య సంతాన కృష్ణన్ అధ్యాపక, డాక్టర్. లక్ష్మి రాజేష్ స్వామీ పరిచారిక , నాళ్ళూరి విష్ణుమూర్తి స్వామీ పరిచారిక, టెంపుల్ సెక్యూరిటీ జలందేర్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేకి సిపిఐ వినతి

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ కుసిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు నాయకత్వం లో వినతి పత్రం సమర్పించారు. దేనికి స్పందించిన చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ 35 సమస్యలతో కూడిన విన్నతిపత్రాన్ని సిపిఐ సమర్పించడం తో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పందించి విన్నతి పత్రాన్ని తీసుకొని ఒకటి నుండి 35 సమస్యలను ఒక్కొక్క దానిపై చర్చించు కుంటూ వివరణ ఇచ్చారు. సమస్యల పరిష్కా రం కోసం తప్పకుండా ప్రభుత్వంతో సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో పార్టీ నాయకులు గోపీనాథ్, మణి ,దాసరి చంద్ర, మునిరత్నం నాయుడు, విజయ్ గౌరి, రమాదేవి, కుమారి, కవిత, లత, దామోదరం తదితరులు పాల్గొన్నారు.